వెంకన్న పెండ్లికొడుకాయెనె

- నేడు వాడపల్లి వెంకన్న రథోత్సవం, కల్యాణం
- తీర్థం, ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు




ప్రత్యేక అలంకరణలో వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాలు శుక్రవారం ప్రారంభించారు. వేకువ జామున భరద్వాజ గోత్ర పాలకుడు శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పెండ్లి కుమారుడిగా అలంకరించారు. భార్గవశ గోత్ర నామాలతో శ్రీదేవిని, కాశ్యప గోత్రీకురాలు భూదేవిని పెండ్లి కుమార్తెలుగా అలంకరించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 6–15 గంటలకు స్వామి వారి ధ్వజారోహణ, అంకురార్పణ, నిత్య బలిహరణ అనంతరం స్వామి వారి దర్శనాలకు అనుమతి ఇచ్చారు. వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం శ్రీమాన్ ఖండవల్లి రాజేశ్వర వరప్రసాద్ ఆధ్వర్యంలో వేదపండితులు, అర్చక బృందం ఘనంగా నిర్వహించారు.

నేడు రథోత్సవం, కల్యాణం

చైత్రశుద్ధ ఏకాదశి శనివారం రాత్రి 7.01 గంటలకు స్వామి కల్యాణాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మధ్యాహ్నం 3గంటలకు స్వామివారి రథోత్సవం నిర్వహిస్తారు. ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పిస్తారు.

దేశభక్తికి గుర్తుగా స్మారక చిహ్నం

1931లో స్వాతంత్య్ర ఉద్యమంలో ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకన్న కల్యాణ ఉత్సవాల్లో దేశభక్తి కట్టలు తెంచుకుంది. గాంధీజీ పిలుపు మేరకు పరిసర ప్రాంతాలకు చెందిన నాయకులు రథోత్సవ కార్యక్రమంలో దేశ సమైక్యతను చాటే స్వరాజ్య జెండాను, గాంధీజీ చిత్ర పటాన్ని స్వామివారి రథంపై ఉంచేందుకు ప్రయత్నించారు.


సమరయోధుల స్మారక చిహ్నం


ఉత్సవానికి సిద్ధమైన రథం

దీంతో బ్రిటీష్ సైన్యం జరిపిన కాల్పుల్లో ముగ్గురు అమరులు కాగా మరో 16మందిపై కేసులు నమోదు చేశారు. వారి దేశభక్తికి గుర్తుగా ఆలయ ప్రాంగణంలో స్వాతంత్య్ర సమరయోధుల స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేశారు.

భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు

రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలి రానుండడంతో ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఏర్పాట్లు పర్యవేక్షించారు. మెర్లపాలెం నుంచి వాడపల్లి వరకు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలివేంద్రాలు, పాలు, పులిహోర , అన్నదానం నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు.

వ్యాపారుల సందడి

తీర్థ మహోత్సవానికి వ్యాపార సముదాయాలు సిద్ధమయ్యాయి. వారం రోజులపాటు నిర్వహించే స్వామి వారి కల్యాణోత్సవాలకు తరలివచ్చే భక్తులు తమకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేస్తూ ఉంటారు. రంగుల రాట్నం, జెయింట్‌వీల్, వంటివి నిర్వాహకులు సిద్ధం చేశారు. భక్తుల కోసం ఆలయంలో లడ్డూలను తయారు చేస్తున్నారు.

విద్యుత్ కాంతులతో వెంకన్న ఆలయం

ఆలయ ప్రాంగణంలో స్వామివారి కల్యాణ వేదిక, పచ్చని పందిర్లు, విద్యుత్‌కాంతుల మధ్య స్వామి వారి ఆలయం కాంతులీనుతోంది. మిరమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో ఆలయం కల్యాణోత్సవానికి ముస్తాబైంది.

విస్తృత పోలీస్ బందోబస్తు

రాష్ట్ర నలుమూలల నుంచి యాత్రికులు స్వామి వారి కల్యాణోత్సవాలకు తరలిరానున్న దృష్ట్యా అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. రావులపాలెం సీఐ రజనీకుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు, ఏఎస్సైలు, హెచ్‌సీలు, సుమారు 200 మంది పోలీస్, హోంగార్డులు ఉత్సవ ఏర్పాట్లుకు తరలివచ్చారు.

ఆరోగ్యశ్రీ పేదలకు వరం

అంబాజీపేట: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం అన్ని వర్గాల పేదలకు వరం వంటిదని, దానిని విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో వైద్యాధికారి వి.గౌతమి అధ్యక్షతన ఆరోగ్యశ్రీ వైద్య సేవలు, వివరాలపై ఏఎన్ఎంలకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యం చేయించుకున్న రోగులకు రూ.225 చొప్పున రూ.5 వేలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెల్లిస్తున్నారన్నారు. అలాగే డెలివరీ అయిన వారికి రూ.5 వేలు, డయాలసిస్ రోగికి రూ.10 వేలు చెల్లిస్తున్నారన్నారు. ఈ వివరాలన్నింటినీ గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం ఆరోగ్యమిత్ర డి.ధనరాజ్ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ మాన్యువల్ పుస్తకాలను ఏఎన్ఎంలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఐ.రత్నంరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కల్పించాలి

రాజోలు: ప్రతి నెలాఖరున 30, 31 తేదీల్లో గ్రామ సచివాలయాల పరిధిలో చట్టాలపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు చెల్లి ఆనంద ప్రకాష్ సూచించారు. శుక్రవారం రాజోలు రోటరీ క్లబ్ సమావేశమందిరంలో తహసీల్దార్ ముక్తేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కాలువలో మునిగి వ్యక్తి మృతి

ఆత్రేయపురం: మండల పరిధిలోని వెలిచేరు గ్రామానికి చెందిన మంతెన సుబ్రహ్మణ్యరాజు (67) కాలువకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి పడి మృతి చెందినట్లు ఎస్సై సీహెచ్ సుధాకర్ తెలిపారు. మృతదేహం శుక్రవారం వెలిచేరు సమీపంలో లభ్యమైనట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాజోలు బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

రాజోలు: స్థానిక బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం జరిగింది. స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికల అధికారి బెల్లంకొండ సూరిబాబు పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. రాజోలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కోట సుధాకర్, ప్రధాన క్యాదర్శిగా కె.శేషగిరిరావు, ఉపాధ్యక్షుడిగా ఎం.సాయిబాబు, కోశాధికారిగా ఆచంట శ్రీనివాసరావు, కార్యదర్శులుగా తాళ్ల నాగరాజు, జె.శ్రీనివాసరాజా ఎన్నికయ్యారు. న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తామని అధ్యక్షుడు కోట సుధాకర్ మాట్లాడారు. నూతన కార్యవర్గాన్ని మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, సీనియర్ న్యాయవాదులు వాడ్రేవు పాపయ్యపంతులు, వెంపరాల కామేశ్వరరావు, పొన్నాడ సూర్యారావు, పీవీ కృష్ణంరాజు అభినందించారు.

సంక్షిప్తంగా..

సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యం

అయినవిల్లి: ప్రజా సంక్షేమ పాలన సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, ఆయనకు ప్రజలంతా సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. శుక్రవారం అయినవిల్లిలో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఇంటింటికీ తిరిగి ప్రజలను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా! లేదా! అని ఆరా తీశారు. మహిళలు అడుగడుగునా ఎమ్మెల్యే చిట్టిబాబుకు హారతులు పట్టి స్వాగతం పలికారు. గ్రామంలో డ్రెయిన్లు, రహదారులు నిర్మించాలన్నారు. చిట్టిబాబు మాట్లాడుతూ జగన్ పాలనలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బయ్యా చిన్నిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పేరిచర్ల గణపతిరాజు, నంబూరి వెంకటరమణరాజు, నంబూరి రాంబాబు, కాకిలేటి శ్రీనివాస్, విళ్ల సుభాకర్, మిండగుదిటి చిన్ని, గుత్తుల నాగబాబు, పంబల సరస్వతీరావు, దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కొత్తపేట: స్థానిక బోడిపాలెం వంతెన వద్ద వేంచేసిన గౌతమి అయ్యప్ప స్వామి వారి ఆలయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సలాది బ్రహ్మాజీ, గ్రంధి నాగేశ్వరరావు దంపతులతో ఆలయ ప్రధాన అర్చకడు మరంగంటి వెంకటరామలక్ష్మీ నరసింహ సమ్మాశ్వార్, వేదపండితులు స్వామికి పంచామృతాభిషేకం, గణపతి హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంలో భారీ ఎత్తున అన్నసమారాధన జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక యువకులు వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సామాజిక సురక్షిత మంచినీటి కేంద్రం ప్రారంభం

సఖినేటిపల్లి: మండలంలోని గొందిలో నాంది సామాజిక సురక్షిత మంచినీటి కేంద్రాన్ని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు శుక్రవారం ప్రారంభించారు. వజ్రం గ్రూపు (బెంగుళూరు), గొంది గ్రామ పంచాయతీ, దాత ముత్యాల నాగేశ్వరరావు సహకారంతో ఈ కేంద్రాన్ని నెలకొల్పారు. జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, సర్పంచ్ దొండపాటి రవికుమార్, స్థానికులు పాల్గొన్నారు.

15లోగా చెరువులను నింపుకోవాలి

కొత్తపేట: ప్రధాన పంట కాలువలకు ఏప్రిల్ 15వ తేదీ నుంచి సాగునీరు నిలిపివేస్తున్నట్టు ఇరిగేషన్ శాఖ స్థానిక ఏఈ వి.నవీన్‌కుమార్ తెలిపారు. కొత్తపేట, బిళ్లకుర్రు, వానపల్లి, వాడపాలెం, మోడేకుర్రు, మందపల్లి, వెలవలపల్లి, పసుపల్లి గ్రామాల్లో అన్ని చెరువులను 15వ తేదీ లోపు నింపుకోవాలని ఆయా గ్రామ సెక్రటరీలకు సూచించారు.

పశువులకు అత్యవసర వైద్య సదుపాయం

మామిడికుదురు: ఈదరాడ గ్రామలో రెండు పశువులు అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో రైతులు డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ ఉద్యోగులకు ఫోన్ చేశారు. సమాచారం అందుకున్న వెంటనే వెటర్నరీ ఉద్యోగులు గ్రామానికి చేరుకుని అనారోగ్యంతో బాధపడుతున్న కడలి వీరాంజనేయులు, యెరుబండి సత్యనారాయణమూర్తికి చెందిన పశువులకు వైద్య సేవలందించారు. వెటర్నరీ అసిస్టెంట్ పి.రాజు, గోపాలమిత్ర యెరుబండి శ్రీను రెండు పశువులకు సెలైన్లు ఎక్కించడంతో పాటు వైద్య సేవలందించారు.

పాపాలను రంజాన్ దహించి వేస్తుంది

మామిడికుదురు: రంజాన్ నెల పాపాలను దహించి వేస్తుందని మత ప్రబోధకుడు షబ్బర్ అలీజైదీ పేర్కొన్నారు. ప్రవిత్రమైన రంజాన్ సందర్భంగా శుక్రవారం ప్రార్థనల్లో ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. స్థానిక షియా జామియా మసీదుల్లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న మత ప్రబోధకుడు జైదీ మాట్లాడుతూ రంజాన్ నెల ముస్లింలకు అత్యంత పవిత్రమైందని పేర్కొన్నారు. స్థానిక సున్నీ, షియా జామియా మసీదుల్లో జరిగిన ప్రార్థనల్లో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా మసీదు కమిటీల అధ్యక్షులు సర్కిల్ పర్వత్ అలీబేగ్, మసూద్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు.

యువకుల రక్తదానం

కొత్తపేట: స్థానిక వివేకానంద యోగా శిక్షణా కేంద్రం సభ్యులు అనారోగ్యంతో బాధపడుతూ అమలాపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పలువురు వ్యక్తులకు అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేశారు. ఇద్దరు గర్భిణులు, రక్తహీనతతో బాధపడుతున్న మరో నలుగురికి, ఓ డయాలసిస్ పేషెంట్‌కు అత్యవసరంగా బ్లడ్ ఎక్కించాల్సి వచ్చింది. దాంతో పై వ్యక్తుల కుటుంబ సభ్యులు వివేకానంద యోగా శిక్షణా కేంద్రం మాస్టర్ ఆకుల శ్రీనివాస్‌ను సంప్రదించారు. ఆయన తన శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న తన శిష్యులను అమలాపురం తీసుకువెళ్లి రక్తదానం చేయించారు. శ్రీనివాస్‌కు, రక్తదాతలకు అనారోగ్య బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వేధింపుల కేసులో భర్తకు ఆరు నెలల జైలు

అయినవిల్లి: భార్యను వేధింపులకు గురి చేసిన భర్తకు 6 నెలలు జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ అమలాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీనివాసరావు శుక్రవారం తీర్పు వెలువరించారు. దీనికి సంబంధించి ఎస్సై ఎస్.నాగేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని సిరిపల్లికి చెందిన పాము సుధారాణికి రావులపాలెం మండలం వెదిరేశ్వరానికి చెందిన పాము సుబ్రహ్మణ్యంతో వివాహం అయింది. అక్కడే సుబ్రహ్మణ్యం ఎలక్ట్రికల్ ఏఈగా పనిచేస్తున్నాడు. అయితే తనను వేధిస్తున్నాడని 2015లో సుధారాణి ఫిర్యాదు చేసింది. దీనిపై అప్పటి ఎస్సై దుర్గాశేఖర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కోర్టుకు అప్పగించారు. శుక్రవారం దీనిపై అమలాపురం ప్రిన్సిపల్ జూనియర్ కోర్టు జడ్జి శ్రీనివాసరావు ఆరునెలల జైలు శిక్ష రూ.500 జరిమానా విధించారు.

జగన్మోహినీ కేశవస్వామి ఆలయంలో కుంకుమార్చన

ఆత్రేయపురం: ర్యాలిలోని శ్రీ జగన్మోహినీ కేశవస్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా రెండోరోజు శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి సహస్ర నామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, నిత్య ఉపాసన, బలిహరణ, నీరాజన మంత్రపుష్పం, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఏర్పాట్లను ఈవో బి.కృష్ణ చైతన్య పర్యవేక్షించారు.

వచ్చే ఎన్నికల్లో మాదిగలకు సీట్లు కేటాయించాలి

పి.గన్నవరం: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు జిల్లాలోని మాదిగ, మాదిగ ఉపకులాలకు రెండు అసెంబ్లీ స్థానాలు, లేదా ఒక ఎంపీ స్థానాన్ని కేటాయించాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మాదిగ రాజకీయ జేఏసీ సమావేశం తీర్మానించింది. శుక్రవారం పి.గన్నవరం అంబేడ్కర్ కాలనీలో జేఏసీ జిల్లా కార్యదర్శి ఈతకోట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్ ఆకుమర్తి ఆశీర్వాదం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మాదిగలకు టికెట్ ఇస్తామని నమ్మించి మోసగించారని సమావేశం గుర్తు చేసింది. వచ్చే ఎన్నికల్లో తమకు టికెట్లు కేటాయించకపోతే తగిన బుద్ధి చెబుతామని సమావేశం చంద్రబాబును హెచ్చరించింది. సీట్ల విషయంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సైతం మాదిగలను వంచించారని సమావేశం ఆరోపించింది. ప్రతి పేటలోని మాదిగలను కలిసి, వారిలో రాజకీయ చైతన్యం తీసుకువస్తామని సమావేశం వెల్లడించింది. జేఏసీ వైస్ చైర్మన్ గంపల సత్యనారాయణ, నాయకులు నవరపు అబ్రహం, దూర రాజేష్, తవిటికి వీరాభిమన్యుడు, మల్లవరపు వెంకన్న, చింతపర్తి భీమన్న, ఉండ్రావజరపు ఏసేబు తదితరులు పాల్గొన్నారు.

రైతు ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం

కొత్తపేట: రాష్ట్రంలో రైతు ప్రయోజనాలు కాపాడటమే లక్ష్యంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వివిధ రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎంపీపీ మార్గన గంగాధరరావు అన్నారు. మండలంలోని పలివెల పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ పానుగుపాటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ గంగాధరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతు చెమటోడ్చి పండించిన వ్యవసాయ ఉత్పత్తులను దళారీ వ్యవస్థ లేకుండా, నేరుగా రైతుకు తగిన గిట్టుబాటు ధర కల్పించాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని అన్నారు. ఈ విధానాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రతి రూపాయి రైతుల ఖాతాకు జమ అవుతుందన్నారు. ఆదాయ, వ్యయాలు వివరించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యురాలు గునిపే శ్యామల, పీఏసీఎస్ పర్సన్లు కడలి వెంకటేశ్వరరావు, దుళ్ల రాజు, సెక్రటరీ చక్రి, మండల ఏఏబీ సభ్యుడు ఎంకే సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.





మహిళలకు బాసటగా వైఎస్సార్ ఆసరా

ఎమ్మెల్యేలు వరప్రసాదరావు, చిట్టిబాబు


వైఎస్సార్ ఆసరా చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు వరప్రసాదరావు, చిట్టిబాబు

మామిడికుదురు: మ్యానిఫెస్టో అంటే అంకెల గారడీ కాదు అది ఒక పవిత్రమైన భగవద్గీత అన్న పలుకులను నిజం చేసిన నేత సీఎం జగన్‌మోహ న్‌రెడ్డి అని రాజోలు, పి.గన్నవరం ఎమ్మెల్యేలు రాపాక వరప్రసాదరావు, కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. పాశర్లపూడి కై కాలపేటలో శుక్ర వారం డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. 1294 డ్వాకా సం ఘాలకు రూ.10.12 కోట్ల విలువైన చెక్కులు పం పిణీ చేశారు. సభలో వరప్రసాదరావు, చిట్టిబాబు మాట్లాడుతూ సంక్షేమాన్ని చూసి ఓటెయ్యండి అని అడిగే ఏకై క సీఎం జగన్ అన్నారు. గత ప్రభుత్వం డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని మహిళలను మోసగించిందన్నారు. కానీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతలుగా రుణాలు మాఫీ చేస్తున్నా రన్నారు. దీంతో పాటు రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత జగన్‌కే దక్కింద న్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అధికారం లోకి వస్తేనే సంక్షేమ పథకాలు అమలవుతాయని, దీన్ని గుర్తు పెట్టుకుని ప్రతి ఒక్కరూ జగన్‌కు బాస టగా నిలవాలన్నారు. ఎక్కడా మాట తప్పకుండా పాలన చేస్తున్న జగన్ నాయకత్వానికి ప్రతి ఒక్కరూ తోడుగా నిలవాలని ఎమ్మెల్యేలు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు కశిరెడ్డి అం జిబాబు, మట్టా శైలజ, ఎంపీపీ కుసుమ వనజకు మారి, ఏఎంసీ చైర్మన్లు నక్కా కృష్ణవేణి, గుబ్బల రోజారమణి, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి దుర్గాప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్లు యామీవీ సత్యనారాయణ, కటకంశెట్టి ఆదిత్య, గెడ్డం కృష్ణ మూర్తి, పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాము తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డు సమస్య పరిష్కారానికి చర్యలు


హడ్కోకాలనీలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆర్డీవో ముక్కంటి

అంబాజీపేట: మాచవరం పంచాయతీ పరిధిలో కాల నీలు, రహదారుల వెంబడి పేరుకుపోయిన చెత్త సమ స్యకు పరిష్కరించేందుకు శాశ్వత డంపింగ్ యార్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి అన్నారు. గ్రామంలో పేరుకు పోయిన చెత్త నుండి దుర్వాసన వెదజల్లుతుందని తక్షణమే చెత్తను తొలగించేలా మార్గం చూడాలంటూ కొర్లపాటివారిపాలెం, హడ్కో కాలనీ, మాచవరం గ్రామస్తులు స్థానిక మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే కొం డేటి చిట్టిబాబును శుక్రవారం కోరారు. డంపింగ్ యార్డు లేక పోవడం వల్ల చెత్తను తొలగించలేదని పం చాయతీ కార్యదర్శి కుమార్ వివరించారు. చెత్తను కాలనీ నుండి తీసుకువెళితే అడ్డుకుంటామని, ఆ చెత్త వల్ల కాలనీ వాసులు అనారోగ్యాల బారిన పడుతు న్నారని హడ్కో కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వారపు సంత జరిగే ప్రాంతంలో చెత్తను, మాంస విక్రయాల ప్రదేశంలో వదిలేసిన వ్యర్థాలను తొలగించకుంటే వచ్చే బుధవారం సంత జరగకుండా అడ్డుకుంటామని పాలెం వాసులు హెచ్చరించారు. సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు వివరించారు. దాంతో హడ్కోకాలనీలో చెత్త వేసే ప్రాంతాన్ని ఆయన పరిశీ లించారు. డంపింగ్ యార్డు నిర్మాణానికి స్థలం అవస రమై ఉందన్నారు. అందుకు గాను పంచాయతీ అధికా రుల నుంచి లిఖిత పూర్వకంగా ఉన్నతాధికారులకు నివేదించాల్సి ఉందన్నారు. ఉన్నాతాధికారుల ఆదే శాల మేరకు స్థల సేకరణ చేసి డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం చూపించేలా చర్యలు తీసుకుంటా మన్నారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ టి.మంగతా యారు, స్థానికులు పాల్గొన్నారు.

మరింత మందికి ఉపాధి పనులు కల్పించాలి

సఖినేటిపల్లి: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో రానున్న ఆర్థిక సంవత్సరంలో మరింత మందికి ఉపాధి కల్పించే విధంగా పనులను రూపొందించాలని ఎంపీపీ వీరా మల్లిబాబు సిబ్బందికి సూచించారు. శుక్రవారం స్థానిక మం డల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అధ్యక్షతన పథకంలో 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి చేసిన పనులపై పరిశీలన, చేసిన పనులకు వేతనదారులకు వేత నాలు సక్రమంగా అందాయా, లేదా అన్నదానిపై డ్వామా పీడీ, ఇన్‌చార్జ్ డీపీవో ఎస్.మధుసూదనరావు సమీక్షించారు. పనులపై గ్రామ స్థాయిల్లో ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకూ నిర్వహించిన సభల్లో కింది స్థాయి సిబ్బంది ప్రజల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా రూపొందించిన నివేదికపై డ్వామా పీడీ సమీక్ష చేశారు. 16 గ్రామాల్లో మొత్తం 376 పనులకు చెందిన మెటీరియల్, కూలీల వేతనాలు కలిపి రూ.7,92,69,365 వ్యయంపై పీడీ పరిశీలన చేశారు. ఈ సం దర్భంగా పీడీ మాట్లాడుతూ, అంతర్వేదిపాలెం, శృంగవర ప్పాడు, టేకిశెట్టిపాలెం గ్రామాల్లో పనుల సంఖ్య వచ్చే ఆర్థిక సంవత్సరంలో పెంచాలని సూచించారు. పనులు వద్ద తీసే ఫొటోలను సరైన రీతిలో ఉండేటట్టు చూడాలని ఆదేశించారు. జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ-2 రుద్రరాజు చినరాజా, ఎంపీడీవో భీమారావు, ఈవోపీఆర్డీ సూర్యనారా యణ, హెచ్ఆర్ మేనేజర్ సత్యనారాయణ, ఏపీడీలు నాగ ప్రసాద్, రవికిరణ్, ఎస్ఆర్పీ ఆవు లయ్య, జేఈ శ్రీని వాస్, ప్లాంటేషన్ మేనేజర్ ఎం .త్రినాథ్, డీఆరీ ్రలు, ఉపాధి పథకం సిబ్బంది, వేతనదారులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధికే ప్రాధాన్యం

రాజోలు: సంక్షేమం, అభివృద్ధికే తొలి ప్రాధాన్యతనిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. శుక్రవారం చింతలపల్లిలో రాపాక వారి మెరక, పోతుమట్ల ప్రాంతాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాపాక నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. సుపరిపాలన కోసం రాష్ట్రంలో అనేక సంస్కరణలు చేశారన్నారు. గ్రామసచివాలయం, వలంటీర్ల వ్యవస్థతో కొత్త ఒరవడి సృష్టించారన్నారు. కార్య క్రమంలో సర్పంచ్ మట్టా ప్రసన్నకుమారి, ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజార మణి, జెడ్పీటీసీ సభ్యురాలు మట్టా శైలజ, మాజీ సర్పంచ్ గెడ్డం సత్యనారాయణ, మట్టా సురేష్, కంచర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాఫెడ్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

అంబాజీపేట: సంక్షోభంలో ఉన్న కొబ్బరి రైతులకు ఆదుకునేందుకు నాఫెడ్ కొను గోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు డైరెక్టర్‌లు ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబును కోరారు. అంబాజీపేట మార్కెట్ యార్డులో చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు అధ్యక్షతన పాలకవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ మార్కెట్ కమిటీ ద్వారా మెరుగైన సేవలు అందించాలన్నారు. రైతుల ఆర్థిక పురోభివృద్ధికి అండగా ఉండాలన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, కార్య దర్శి, యాళ్ల సత్య భాస్కరరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి కె.విశాలాక్షి, కోట విజయరాజు, కొప్పిశెట్టి రాంబాబు, నేదునూరి పుష్పకుమారి, అడపా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

దాతల సేవలు అభినందనీయం

అంబాజీపేట: గ్రామాభివృద్ధితో పాటు రోగులకు ఉచిత వైద్యం అందిస్తున్న సేవాత త్పరులు అభినందనీయులని, దాతలు చేసిన సేవలు ప్రజల హృదయాల్లో నిలిచ పోతాయని సర్పంచ్ కోట బేబీరాణి, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, రీజనల్ హెల్త్ కో ఆర్డినేటర్ పీవీవీఎస్ఎన్ రాజు, హెల్త్ మేనేజర్ పి.మస్తాన్‌బాబు, శిల్పి రాజ్‌కుమార్ వుడయార్ అన్నారు. చిరతపూడిలో బైర్రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన గ్రామ వికాస సేవా కేంద్రం, నూతన ఆస్పత్రి భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఫౌం డేషన్ కన్వీనర్ రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ ఎల్ఆర్‌కె మూర్తి, కో కన్వీనర్ అసిస్టెంట్ ఎస్ఐ ఇళ్ల ఏడుకొండలు ఆర్థిక సాయంతో రూ.13 లక్షలతో నిర్మించిన భవనాలు ప్రజల సేవ చేసేందుకు ఉపయోగపడతాయన్నారు. పేద ప్రజలకు, గ్రామస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ భవనాలు నిర్మించినట్లు వారు తెలిపారు. అనం తరం అమలాపురం కిమ్స్ ఆస్పత్రి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిం చారు. ఫౌండేషన్ వైద్యులు కృష్ణంరాజు, కిమ్స్ వైద్యులు ఆధ్వర్యంలో రోగులను పరీ క్షించి మందులు పంపిణీ చేశారు. అంతకుముందు జీవనోపాధిలో శిక్షణలో భాగంగా టైలరింగ్ పూర్తి చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ హెల్ కో ఆర్డినేటర్ గంగరాజు, సత్యనారాయణ, వీసీఏలు ప్రవీణ్, ప్రసా ద్‌రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి వార్షికోత్సవం

అంబాజీపేట: గంగలకుర్రు శివారు పెదగరువులో గణపతి ఆలయ ఆరో వార్షికో త్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద భారీ అన్నసమారాధన చేపట్టారు.

పరీక్ష అట్టల పంపిణీ

అంబాజీపేట: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నందెపు రాజేష్ జ్ఞాప కార్థం పూర్వ విద్యార్థులు స్థానిక జెడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలను శుక్రవారం పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు వెన్నపు సత్యనారాయణ తదితరుల పర్యవేక్షణలో అట్టలతో పాటు పెన్నులు, పెన్సిల్, స్కేలు, ఎరేజర్, షార్పనర్‌లను విద్యార్థులకు అందించారు. రాజేష్ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.

చలివేంద్రంతో ఉపశమనం

అంబాజీపేట: వేసవి తాపం నుంచి సేదతీరేందుకు చలివేంద్రాలతో ఉపశమనం పొందవచ్చని వైఎస్సార్ సీపీ నాయకుడు బండారు మల్లిబాబు అన్నారు. ముక్కా మలలో శ్రీకళా వెంకట్రావు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని మల్లిబాబు శుక్రవారం ప్రారంబించారు. ప్రతి గ్రామంలో చలివేం ద్రాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని మల్లిబాబు కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.









